విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 9 అక్టోబర్ 2025

# తాడిమర్రిలో యల్లమ్మ సాగు మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

- సంస్కృతి, సాంప్రదాయాలే మన సమాజ బలం - తాడిమర్రి మహోత్సవంలో మంత్రి సందేశం
- వేలాదిమంది ఒకే వేదికపై చేరి ఐకమత్యాన్ని చాటారు
- పెదయ్య స్వామి ఆశీస్సులతో రైతు జీవితాల్లో వెలుగులు నిండాలి
- మన సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత
- మన ఐకమత్యమే మన బలం - అదే సమాజ గౌరవానికి దారి




తాడిమర్రి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

తాడిమర్రి, అక్టోబర్ 08:%-% సత్యసాయి జిల్లా తాడిమర్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ మరియు యల్లమ్మ సాగు మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా శ్రీ పెదయ్య స్వామి మరియు యల్లమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, అంకురార్పణ, కళ్యాణోత్సవం, పూర్ణాహుతి, మం-మంగళహారతి వంటి పూజలలో పాలుపంచుకున్నారు. ఆయనతో పాటు స్థానిక ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, కుల గురువులు, గణాచార్యులు, గౌళ్లు, కాపులు మరియు అనేక వంశస్తులు భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దయ్య స్వామి పరస సందర్భంగా జరిగిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ %-% 77 గుడికట్లలో వెలసిన ఏకైక దైవం శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి. ఈ దైవ పరుసలో వేలాదిమంది సోదర సోదరీమణులు ఒకే చోటకు చేరి ఐకమత్యాన్ని చాటుతున్నారు. మన సమాజమంతా ఒక్కటేనని, మన సాంప్రదాయాలు, మన సంస్కృతి ఎంత గొప్పవో ఈ ఉత్సవం ద్వారా ప్రతిఫలిస్తోంది. మన భవిష్యత్ తరాలకి ఈ పరస వైశిష్టత, ప్రాశిష్టతను పరిచయం చేయడం మనందరి బాధ్యత, అని అన్నారు.

అలాగే శ్రీ పెదయ్య స్వామి ఆశీస్సులు అందరిమీద ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. ఈ దిశగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వానికి కూడా పెద్దయ్య స్వామి ఆశీర్వాదం లభించాలని ప్రార్థిస్తున్నాను, అని మంత్రి అన్నారు. మంత్రి ఈ సందర్భంగా మూడు వంశస్తుల కృషిని అభినందిస్తూ, ఈ మహోత్సవం మన ఐకమత్యానికి ప్రతీక. మనమంతా ఒకటిగా ఉంటేనే సమాజం మనల్ని గౌరవిస్తుంది. ఈ ఐకమత్యం ఎప్పటికీ కొనసాగాలని ఆశిస్తున్నాను, అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్వేటి ఆనంద్, గంగాధర, ఆర్వేటి సదా, కొంక నాగార్జున, అనుగుతి రమణ, చిల్లకాటమయ్య, వేలాదిమంది భక్తులు, కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## "సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్"పై వైద్య పర ప్రయోజనాలపై అవగాహనకల్పించాలి డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి



అనంతపురం, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ సంస్కరణల కారణంగా తగ్గించిన సందర్భంగా "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది ముఖ్యంగా వైద్యచికిస్తాలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు మరియు వైద్య పరికరాలు అలాగే అత్యవసర ప్రాణాధార మందులు అందుబాటుధరలో ఉండటానికి 12 శాతం నుండి 0.శాతం కు తగ్గించారు జీఎస్టీ పూర్తిగా తాగించడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులుతగ్గనున్నవని ముఖ్యంగా క్యాన్సర్,ఎచ్ ఐ వి, టీబీ వంటి వ్యాధులకు ఉపయోగించే 33 ప్రాణాధార మందులు పై పూర్తిగా జీఎస్టీ రద్దు చేయడం జరిగింది అలాగే సాధారణ మందులు,పై 12 లేదా 18 శాతము పై 5 శాతం కు ,గ్లూకోమీటర్స్ , టెస్ట్ ట్రిప్స్ పై 12 శాతం నుండి 5 శాతం కు ,థర్మా మీటర్స్ 18 శాతం నుండి 5శాతం కు ,మెడికల్ ఆక్సీజన్ 12 శాతం నుండి 5 శాతం కు, రోగ నిర్ధారణ పరీక్షలు చేసే కిట్స్ 12 శాతం నుండి 5 శాతం కు కళ్ల జోడులు 28 శాతం నుండి 5 శాతం కు,వైద్య పరికరాలు 12 శాతం నుండి 5 శాతం కు,ఆరోగ్య బీమా 18 శాతం నుండి 0 శాతం కు, మరియు ఆయుర్వేద,హెూమియో పతి, యూనాని మందుల పై 12 శాతం నుండి 5 శాతం వరకు ఖర్చు తగ్గించడం జరిగింది. అంతే కాక చిన్నారుల శిశువులకు ఉపయోగించే నాఫ్కిన్లు లైనర్లు,ఫీడింగ్ బాటిల్స్ పై. వ్యక్తిగత ఆరోగ్య బీమా అంశాలు పై కూడా జిఎస్టీ పూర్తిగా మేనహాయింపును ఇచ్చారని , అలాగే క్యాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రస్తుత మున్న జిఎస్టీ 28 శాతం నుంచి 40 శాతం కు పెంచారని దీనితో పొగాకు వినియోగం తగ్గుతుందని తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు, జిఎస్టీ తగ్గించడం వల్ల ఆరోగ్యమెరుగు కోసం సులువుగా చికిత్సలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి తెలిపారు .

ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారులు మరియు సిబ్బంది ,డాక్టర్స్ ,సూపర్వైజరీ సిబ్బంది , ఏ యన్ యం ఆశ కార్యకర్తలు రేపటి నుండి గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్య రంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను అన్ని శాఖ ల తో అనుసంధానం చేసుకొని అవగాహన కల్పించవలేనని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించడం జరిగింది

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ చెరువును పేదలకు పంచుతాం





- ప్రభుత్వ చెరువు పట్టాగా మారిన వైనం
- కబ్జాలకు పెత్తందారులకు పుష్కలంగా రెవిన్యూ అధికారులు మద్దతు
- చెరువు కట్ట, మరవలను చెరిపి కమర్షియల్ అవతారాలు
- పెత్తందారుల చేతుల్లో చిక్కుకున్న చెరువు భూమిని
- నిరుపేదలకు పంచేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం

కూడేరు, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి సర్వే నంబర్ 93 లో 134.67 ఎకరాల ప్రభుత్వ చెరువు భూమి అన్యాక్రాంతం పై....సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు బుధవారం రోజున ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి రాయుడు మాట్లాడుతూ నేడు కూడేరు మండల పరిధిలోని ప్రభుత్వ భూముల కబ్జాకు పెత్తందారులకు, పెద్ద పెద్ద భూస్వాములకు, రియాల్టర్ వ్యాపారులకు, అక్రమార్కులకు, రెవెన్యూ అధికారుల మద్దతు పుష్కలంగా ఉండడంతో కూడేరు మండలం అక్రమార్కులకు, కబ్జాలకు కేంద్ర బిందువుగా మారింది. దాంతో గతంలో అఖిల భారత రైతు కూలీ సంఘం తరఫున వేలాది మంది నిరుపేదలను కలుపుకుని ప్రభుత్వ భూముల అన్యకాంతం పై ఎన్నోసార్లు ధర్నాలు, రాస్తారోకోలు, కరపత్రాలతో ఉద్యమాల రూపంలో తాసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో... పేద ప్రజల ప్రయోజనాల కోసం అఖిల భారత రైతు కూలీ సంఘం తరఫున కబ్జాకు గురైన ప్రభుత్వ చెరువు భూమిని పేదలకు పంచేంతవరకు పోరాటం కొనసాగిస్తుందని అలాంటి సందర్భంలో ఈశ్వరులు,కోటీశ్వరులు కబ్జాదారులు, అక్రమార్కుల చేతుల్లో చిక్కుకొని అన్యాక్రాంతమైన బ్రాహ్మణపల్లి చెరువు ను నిరుపేదల కు ఇంటి స్థలాల కోసం ప్రభుత్వ చెరువును కేటాయించేంతవరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం తరఫున పెద్ద ఎత్తున జనాలను కలుపుకొని నిరుపేదలకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జిల్లా కోశాధికారి రాయుడు హెచ్చరించారు. 1920 మధ్యకాలంలో బ్రిటిష్ వారు బ్రాహ్మణపల్లి గ్రామ సర్వే నంబర్ 93 ను చెరువుగా గుర్తించడం జరిగింది అని అలాంటి చెరువు భూమికి రెవెన్యూ అధికారులు అక్రమాసురులు, పెత్తందారులు, కబ్జాదారులు ఏకమై చివరకు 134 ఎకరాల చెరువు భూమి పట్టా భూమిగా మార్చిన వైనాన్ని చూస్తూ ఉంటే ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని ఎక్కడైనా కూడా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆస్తులను కాపాడి, నిరుపేదలకు కేటాయించాల్సిన ప్రభుత్వ భూముల సైతం కబ్జా గురి అవుతావు ఉన్న పట్టించుకునే నాధుడే కరవయ్యారని రాయుడు ప్రశ్నించారు. మరి రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులు పెత్తందారులు ఏకమై అక్రమాలకు పాల్పడుతూ నేడు ప్రభుత్వ చెరువు భూములకు పట్టాలు ఎలా పుట్టుకొస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి చెరువు కట్ట హద్దులును, మరువలను చెరిపి కమర్షియల్ అవతారాలు ఎత్తుతున్నారని అలాంటి వారిపై జిల్లా ఉన్నత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వ చెరువు భూములను నిరుపేదల ఇంటి స్థలాల కోసం కేటాయించాలని లేదంటే పెత్తందారుల, కబ్జాదారుల చేతుల్లో చిక్కుకున్న ఈ ప్రభుత్వ చెరువు భూమిని నిరుపేదల ఇంటి స్థలాల కోసం పంచేంతవరకు అఖిల భారత రైతు కూలీ సంఘం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని జిల్లా కోశాధికారి రాయుడు హెచ్చరించారు

## "జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్-2025" పైనల్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ



అనంతపురం, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో, స్థానిక అర్డిటి స్టేడియం నందు జర్నలిస్టుల ఐఖ్యత కొరకు ఈ నెల 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ "జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్-2025" పైనల్ మ్యాచ్ ను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రములో మాట్లాడుతూ కలం బలంతో, ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్లను ఎదుర్కొంటూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని నిజాయితీగా ప్రజలకు తెలియజేస్తూ, సమాజాన్ని కుటుంబంగా భావించే వారు పాత్రికేయ మిత్రులని, అలాంటి ఒత్తిడుల నుండి ఇలాంటి పోటీలలో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందడమే కాకుండా, వారిలో ఐకమత్యం చాటుతుందని తెలియజేశారు. జయాపజయాలను పక్కన పెట్టి ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలని, ఇరు జట్లకు శుభాకాంక్షలు అందజేస్తూ, 13 జిల్లాలు, 16 జట్లు మరియు 240 మంది క్రీడాకారులతో ఇంతటి గొప్ప కార్యక్రమాని ఏర్పాటుచేసిన జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొనమనేని విజయ్ కుమార్ గారు, శ్రీ వెంకట రెడ్డి గారు, శ్రీ జగదీష్ గారు, శ్రీ శివ గారు, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కూడేరు పోలీస్ స్టేషన్ ఏమైనా పార్టీ కార్యాలయమా..?





- నేరుగా సిఐ చాంబర్లో నే సివిల్ పంచాయతీలు, కేకు కటింగులు
- సామాన్య ప్రజల్ని తెదేపా పార్టీలోకి చేర్పించే యత్నం
- పార్టీ కార్యాలయాన్ని తలపిస్తున్న పోలీస్ స్టేషన్
- సీఐ రాజు నిర్వాకంపై ఉన్నత పోలీస్ అధికారులు ఆరా తీయండి

కూడేరు, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు పలు సమస్యలపై సామాన్యమైన ప్రజలు వస్తూ పోతూ ఉంటారు. అయితే అక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ మాత్రం అదే అదునుగా భావించి మీ సమస్యలు పరిష్కారం కావాలంటే తెదేపా పార్టీ పెద్దల ను ప్రసన్నం చేసుకొని పార్టీ కండువా కప్పుకుంటే మీ సమస్యలు తీరిపోతాయంటూ... సామాన్యమైన ప్రజలను పార్టీలోకి చేర్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేరుగా సిఐ ఛాంబర్ లోని సివిల్ పంచాయతీలు, కేకులు కటింగ్ చేస్తూ... పోలీస్ స్టేషన్ ను తెదేపా పార్టీ కార్యాలయంగా తలపిస్తున్న తీరు చూస్తా ఉంటే విష్మయానికి గురి చేస్తోంది . ప్రజా సమస్యల పరిష్కార కార్యాలయంలో నే సొంతపార్టీ కార్యకర్తగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వ్యవహరిస్తున్నారంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం, అయితే కూడేరు పోలీస్ స్టేషన్ లోనే అధికార పార్టీ కి చెందిన వారితో సిఐ ఛాంబర్ లోని కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా కూడేరు పోలీస్టేషన్లో పార్టీ కార్యాలయంగా మార్చేస్తున్న వైనాన్ని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పై మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పలు ఘటనలపై జిల్లా పోలీసు ఉన్నత అధికారులు ఆరా తీసి చర్యలు చేపట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## రూ.92 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ,మడకశిర ఎమ్మెల్యే యం.యస్. రాజు



శింగనమల, అక్టోబర్ 8 (అనంత ప్రభ)

శింగనమల మండలంలోని అలంకరాయినిపేట గ్రామం నందు రూ.92 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు గ్రామ నివాసి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంటేశ్వరులు , శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు ,రాష్ట్ర టిడిపి కమిటీ అధికార ప్రతినిధి ఆలం నర్సానాయుడు కలిసి నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో సిసి రోడ్లు, సిసి మురికి కాలువలు, బస్సు షెల్టర్, వాటర్ ప్లాంట్, వాంటర్ ట్యాంక్ కొరకు 92 లక్షల రూపాయలు వ్యయము చేయనున్నారు.

ఈ సందర్భంగా స్వగ్రామవాసి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్తులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఏర్పడగానే నెరవేరుస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా మారుమూల గ్రామమైన అలంకరాయినిపేటకి ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణస్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ అన్నగా,మడకశిర ఎమ్మెల్యేగా ఎం.ఎస్. రాజు నా వెన్నంటి ఉండి, అలంకరాయుని పేట గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఇదే స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం తరుపున అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

AP 4PG 09 10 2025 THURSDAY qxp_Layout 1 09-10-2025 05:56 AM Page 2



## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



యాడికి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
యాడికి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు శివ, నరేందర్ రెడ్డి, రాజుకు విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాల అందుకున్న పోలీసులను యాడికి సీఐ ఈరన్న, తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు

## కూనా వెంకటస్వామిని పరామర్శించిన టిడిపి నాయకులు



యాడికి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు కూనా వెంకటస్వామి గుండెకు సంబంధించిన సమస్యతో కర్నూల్ లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకులు నంద్యాల రంగస్వామి, రామచంద్ర కర్నూల్ లోని మెడికవర్ ఆసుపత్రికి వెళ్లి కూన వెంకటస్వామిని పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.

## వై యస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడిపత్రి రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని ప్రజా సమస్యలపై గళం విప్పాలని వారు కోరారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, దూద్ వలి, శశిధర్, చాంద్ భాషా, హరీష్ తదితరులు ఉన్నారు.

## పాత నేరస్తులకు కౌన్సిలింగ్...



కదిరి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు సుమారు 20 మంది గతంలో గంజాయి, మట్కా, పేకాట, లాటరీ కేసుల్లో ఉండి పదే పదే వారి ప్రవర్తన మార్చుకోక పోలీస్ స్టేషన్లో షీట్లు నమోదైన వారిని ఈ రోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడకుండా తగిన కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అయిన తహసిల్దార్, కదిరి వారి వద్ద సత్ప్రవర్తనతో ఉండేందుకు ఒక సంవత్సర కాలానికి 05 లక్షల రూపాయల పూచికత్తులు తీసుకోవడము జరిగింది.

ముఖ్య విషయము ఏమనగా ఎవరైనా కదిరి టౌన్ నందు నేరాలకు పాల్పడినట్లయితే వారు తప్పనిసరిగా జైలుకు వెళ్ళవలసి ఉంటుంది. లేని పక్షంలో నేరాలు మానుకోలేమని అనుకునే వారు ఖచ్చితంగా ఊరు వదిలిపెట్టి పోవాల్సి ఉంటుందని, అంతే కాకుండా ఒకసారి నేరాల్లో పాల్గొని రెండోసారి తిరిగి అదే నేరాల్లో పాల్గొంటూ ఉంటే అటువంటి వారి విషయంలో ఖచ్చితంగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడము జరుగుతుందని తెలియజేయడమైనది. ఇప్పటికే కదిరి టౌన్ నందు గతంలో పలు నేరాలకు పాల్పడిన కొంతమందిని గుర్తించి వారి మీద పీడీ యాక్ట్ కు ప్రపోజల్స్ ను పై అధికారులకు పంపడము జరిగిందని కూడా తెలియజేయడమైనది.






## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



యాడికి, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో ఏ ఎం మొబైల్స్ మరియు ఫ్యాషన్స్ యాజమాన్యం వారు బుధవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏం మొబైల్స్ మరియు ఫ్యాషన్స్ యాజమాన్యమైన కట్టుబడి అజయ్, పర్లపాటి మహేంద్ర మాట్లాడుతూ మొబైల్స్ మరియు ఫ్యాషన్స్ ను ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు సేవా బ్లడ్ సెంటర్ తాడపత్రి వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ శిబిరంలో స్వచ్ఛందంగా 55 మంది రక్తదాతలు తమ రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని, ఎవరైనా రక్తదానం చేయడం వల్ల వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధృవ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సాకరే శంకరప్ప, లక్ష్మీకాంతమ్మ, కాయపాటి నరేష్ యాదవ్, తాడపత్రి సేవా బ్లడ్ సెంటర్ నిర్వాహకులు పేరి అశోక్ కుమార్, పేరి విజయ్ కుమార్, పేరి పవన్ మరియు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

## 42గ్రామాలను కలియతిరిగి ప్రజల్లోకి ఆశాంగిక కార్యకలపాలు పట్లా అవగాహన ప్రజల్లో తెలియచేసి న కంబదురు మండలం ఎస్.ఐ లోకేష్



కళ్యాణదుర్గం, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
మీసహకారం మాకుంటే మానుంచి ఎలాంటి సహాయసకారాలు కావాలన్నా ఎలాంటి మధ్యావర్థుల సంహాయ సహకారాలు లేకుండా నాదగ్గరకు ధైర్యంగా వచ్చి మీసాదాకా బాధాకలు తెలియజేసి మాసహాయ సహకారాలు పొందవచ్చని తెలియజేశారు

ఇసుక దందా, పేకాట, మటక, మారకద్రవ్యాలు, మతత్తుకు బానిసయ్ గ్రామాలలో ఆ శాంగిక కార్యక్రమలు సాగించటం ఇలాంటివి ఏ గ్రామములో కొనసాగించిన సాహించేది లేదని ప్రతిఒక్కరు అప్రమత్తమై మాకుతెలియజేసి వాటిని హారికడితే ప్రతిగ్రామము ఆదర్శ గ్రామంగా మనమండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతాం అని మీసహాయాసహకారాలు అధింవ్వమని మీ కుచేతులేత్తి నమస్కరిస్తున్న నంటూ గ్రామ గ్రామము తెలియజేసి వచ్చాడు చెప్పినమాట ప్రకారం తనకార్యక్రమాలు మొదలపెట్టడం చూరగ్గా పనులు కూడా చేస్తూ ముందుకు అడుగులు వేసస్తున్న యాంగ్ అండ్ డైనమిక్ సబ్బిన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కంబాదూర్ వారు ఇలాంటి పోలీస్ ఆఫీసర్ ప్రతిమండలం లో ఉండాలని ప్రజల్లో తనగుర్చి చర్చలు జరుగుచున్నవి నిర్మొహమాటంగ ఎవరిని లెక్కచేయకుండా ప్రతివిషయాన్ని కులాంకుషంగా చర్చించి అడుగులు వేస్తున్న ఎస్.ఐ లోకేష్ ఇతనిఅడుగులు ఇలాగే కొనసాగి ఇతన్ని ఆదరషంగా ఇతరులు తీసుకొనే విదంగా కొనసాగాలని కోరుతున్న ప్రజలు

## ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన ప్రోగ్రాం



అవగాహన కల్పిస్తున్న ఓ ర్ బ్ల్యూ మంగళమ్మ , భారతి

గుమ్మఘట్ట, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ, మరియు కలుగోడు గ్రామ పెద్దలు ఆశ వర్కర్స్ ఏ ఎన్ ఎం ల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని కలుగోడు గ్రామంలో మంగళమ్మ భారతమ్మ కలిసి పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి ఐ.ఇ.సి. ఇంటెన్సీ ఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల పైన, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఏలాగ సమాజంలో కలిసి జీవించాలి హెచ్ఐవి ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి చెడు వ్యసనాలు డ్రగ్స్ మాదక ద్రవ్యాల అలవాట్లకు నో చెప్పండి అని వివరించారు అలాగే కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017 ఏ.ఆర్.టి మందులు. ఏపీ శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్ఐవి ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఔట్రీచ్ వర్కర్స్ మంగళమ్మ భారతమ్మ ఫీర్ ఎడ్యుకేటర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో రైతులకు యూరియా పంపిణీ చేసిన సర్పంచ్ డేగల లలితమ్మ మరియు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి



శింగనమల, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామం లో బుధవారం సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ ఆదేశానుసారం గుమ్మేపల్లి సర్పంచ్ డేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ డేగల కృష్ణమూర్తి.రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా 12 టన్నుల పంపిణీ చేయడం జరిగింది ఇంకా యూరియా కావాల్సి వస్తే స్టాక్ వచ్చిన తర్వాత రైతులకు పంపిణీ చేస్తామని రైతుల అవసరాలను బట్టి ఉపయోగించుకోవాలని. వైఎస్ఆర్సీపీ నాయకులు మాత్రం టిడిపి ప్రభుత్వం పైన బురద చల్లుతున్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచిందని టిడిపి ప్రభుత్వంలో రైతులకు డ్రిప్, స్పింకర్లు , వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా పంపిణీ జీఎస్టీ ని కూడా రద్దు చేశామన్నారు.అంతే కాకుండా టిడిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు, రైతులు అందరు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు నారాయణమ్మ రైతులు తెలుగుదేశంమరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



మడకశిర, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ అన్న గారి నాయకత్వంలో పనిచేస్తున్న,,,, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టి అంజినప్ప అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు టైగర్ స్వామి.. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు యూ.యన్ శంకరప్ప మడకశిర తాలూకా అధ్యక్షులు బి.ఎన్. రామాంజనేయులు మడకశిర మండల అధ్యక్షుడు టి చందు తీవ్రంగా ఖండించారు.

సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు,

ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని, సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు, రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని. ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు.

సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని టి చందు పిలుపునిచ్చారు.

ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రి తక్షణమే స్పందించాలని మడకశిర తాలూకా ఎమ్మార్పీఎస్ దండోరా డిమాండ్ చేశారు.

“ఇది దేశ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి,” అని అన్నారు. తాను ఈ ఘటనపై భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రికి ఈ-మెయిల్ ద్వారా విజ్ఞప్తి పంపినట్లు ఆయన తెలిపారు.

దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఇది కొత్త భారత్ కాదు ఎ పాత మను రాజ్యం! రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి,” అని పిలుపునిచ్చారు.

## చలో అనంతపురం విజయవంతం చేయాలని యమ్ ఆర్ పి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జగ్గు ల స్వతంత్ర కుమారి పిలుపు



అనంతపురం , అక్టోబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం ఈ నెల అక్టోబర్ 13 వ తేదీన ఎస్.సి వర్గీకరణ తరువాత మొదటి సారిగా అనంతపురం విచ్చే యు చూ న్న ఆరోగ్య శ్రీ ప్రదాత పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ ల ముద్దు బిడ్డ వికలాంగుల ఆత్మ బంధువు ఐన మన మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారికి స్వాగతం పలుకుతూ జిల్లా లోని మాదిగ జాతీ వారందరూ వికలాంగులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు నాగమ్మ గారు జిల్లా మహిళా అధ్యక్షురాలు జగ్గు ల స్వతంత్ర కుమారి గారు యమ్ ఎస్ పి జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతి కుమారి గారు జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి పద్మావతి గారు వి ఎచ్ పి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ గారు ఉపాధ్యక్షురాలు ఊసే బి గారు జిల్లా అధ్యక్షుడు సాకే జానకి రామ్ జిల్లా ప్రధానకార్యదర్శి రంగ నాథ్ గారు పాల్గొనడం జరిగింది

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గారిపై దాడిని ఖండించిన, న్యాయాధికారులు




మడకశిర, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
భారత రాజ్యాంగాన్ని ,భారతీయ న్యాయ వ్యవస్థ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని ,లౌకిక వాదాన్ని కాపాడండి అని ఇది భారత రాజ్యాంగ న్యాయవ్యవస్థ ఆత్మ పై దాడిగా భావించి మడకశిర న్యాయవాదులు తమ విధులను బహిష్కరించడం అయినది సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడిన న్యాయవాదిని వెంటనే అరెస్ట్ చేసి దీనిపై న్యాయ విచారణ జరిపించవలసిందిగా న్యాయవాదులు రెండు రోజులపాటు తమ విధులను బహిష్కరించడమైనది ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అశ్వత్ నారాయణ, కార్యదర్శి ఉమేష్ చంద్ర ,సీనియర్ న్యాయవాదులు వైసీ గోవర్ధన్ రెడ్డి ,గారు రాధాకృష్ణ గారు ,గోవిందరాజులు గారు, రాజన్న ,కిష్టప్ప ,హనుమంత రాయుడు ,త్రిలోక్ ,గోపీనాథ్ కృష్ణమూర్తి, నాగేంద్ర ,మురళీకృష్ణ సురేష్ రాజు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు

## మాంఛో ఫెర్రర్ ను కలిసిన టీడీపీ ఎమ్మెల్యేలు



శింగనమల, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ ను టీడీపీ ఎమ్మెల్యేలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో కేంద్రం వద్దకు వెళ్లిన విషయాలు, ఆర్డీటీ రెన్యూవల్ విషయం మీద అసెంబ్లీలో చర్చించిన విషయాలు, కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరు, కేంద్ర మంత్రులు అందించిన సహాయ సహకారాల గురించి ఫెర్రర్ తో చర్చించారు. ఆర్డీటీ విషయంలో త్వరలోనే కేంద్రం నుండి శుభవార్త అందుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కూటమి ప్రభుత్వం, కేంద్ర మంత్రులు ఆర్డీటీని నిలబెట్టేందుకు అందించిన సహాయ సహకారాలను ఫెర్రర్ కొనియాడారు. ఆర్డీటీ సంస్థ పేదలకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కొనియాడారు. మాంఛో ఫెర్రర్ ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన ఆత్మకూరు కేజీబీవీ హారిక



ఆత్మకూరు, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని కేజీబీవీ నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హారిక...ఇటీవల అనంతపురంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్ 19 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కస్తూరి గాంధీబా పాఠశాల ప్రిన్సిపల్ లీమారోస్, పీఈటి మంజుల, బోధన సిబ్బంది హారికను అభినందించారు.

## వన్యప్రాణుల ఆవశ్యకతను తెలియజేసిన ఫారెస్ట్ సెక్షన్ అధికారిని నీలవేణి



కూడేరు, అక్టోబర్ 8 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వన్యప్రాణాల్లో వారోత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఫారెస్ట్ అధికారిని నీలవేణి విద్యార్థినిలకు వన్యప్రాణుల యొక్క ఆవశ్యకతను స్కూలు పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నీలవేణి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తేజేశ్వర్ రెడ్డి,మారెప్ప, జగదీష్, మరియు రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు

